RNI: TELTEL12215

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక




RANGAREDDY | EDITION : 01 | VOLUME :154 | EDITOR: CHERUKU UPENDAR, | DATE : WEDNESDAY 18 OCTOBER 2023 | PAGES: 4 | RATE: Rs.5/-

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక : 154 | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | తేదీ : బుధవారం 18 అక్టోబర్ 2023 | పేజీలు : 4 | వెల : 5/-

## కాంగ్రెస్ అధికారంలోకొస్తే..

# రైతులకు మళ్లీ కష్టాలు

■ అబద్దాలు, మోసపు మాటలతో, ఆపద మొక్కులు మొక్కుతారు ■ బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కేసీఆర్

రాజన్న సిరిసిల్ల- ప్రభాత సూర్యుడు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పెద్ద ప్రమాదం పొంచి ఉందని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. ఆ పార్టీ తన భుజం మీద గొడ్డలి పెట్టుకుని రెడీగా ఉందని, రైతులకు మళ్లీ కష్టాలు తీసుకొస్తదని కేసీఆర్ అన్నారు. రాజన్న సిరిసిల్ల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఇవాళ ఎక్కడా చూసినా పచ్చటి పంట పొలాలతో ఒక బెత్తడి జాగా ఖాళీ లేకుండా వరి నాట్లు కనడబుతున్నాయని కేసీఆర్ తెలిపారు. ఇది చాలా సంతోషం. మూడు కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించే నా తెలంగాణ బిడ్డలు.. సన్నబియ్యం తినాలనే ఉద్దేశంతో, వచ్చే ప్రభుత్వంలో సన్నబియ్యం ఇవ్వాలని మేనిఫెస్టోలో పెట్టుకున్నామని కేసీఆర్ తెలిపారు.అబద్దాలు, మోసపు మాటలతో, ఆపద మొక్కులు మొక్కుతూ వచ్చే వారుంటారు.. వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని కేసీఆర్ సూచించారు. కేటీ రామారావు గుణమేందో. గణమేందో మీకే ఎక్కువ తెలుసు. ఇక్కడ రావాల్సినవి వచ్చాయి. గొప్ప విద్యాకేంద్రంగా తీర్చిదిద్దుతాం. నీళ్లు పుష్కలంగా వచ్చాయి. అన్ని హంగులు సిరిసిల్ల

మిగతా 2లో





ఘనంగా 69వ జాతీయ చలనచిత్ర అవార్డుల

## ప్రదానోత్సవం

ఢిల్లీ- ప్రభాత సూర్యుడు: ఢిల్లీలో 69వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. పుష్ప చిత్రానికి జాతీయ ఉత్తమ నటుడిగా ఎంపికైన అల్లు అర్జున్... రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా జాతీయ ఉత్తమ నటుడు పురస్కారం అందు కున్నారు. 'ఉప్పెన'కి బుచ్చిబాబు, 'పుష్ప' సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్, 'ఆర్ఆర్ఆర్' సినిమాకు నేపథ్య సంగీతానికి కీరవాణి, కొరియోగ్రఫీకి ప్రేమ్ రక్షిత్, స్పెషల్ ఎఫెక్ట్స్‌కి శ్రీనివాస్ మోహన్, ప్లే బ్యాక్ సింగర్ కాల భైరవ, స్టంట్ కొరియోగ్రఫీకి కింగ్ సోలమన్ అవార్డులు అందుకున్నారు. అలానే 'కొండ పొలం' పాటకు చంద్రబోస్ కూడా జాతీయ అవార్డులు అందుకున్నారు.





పటాన్ చెరు - ప్రభాత సూర్యుడు


# అన్ని వర్గాల మద్దతు మహిపాల్ రెడ్డికే

■ భారీ మెజారిటీతో గెలవనున్న గూడెం మహిపాల్ రెడ్డి ■ గూడెం గెలుపును ఎవరు ఆపలేరు

■ గూడెంను అక్కున చేర్చుకుంటున్న మైనారిటీ వర్గాలు ■ కర్దనూరు ఉప సర్పంచ్ వడ్డే కుమార్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పటాన్ చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డిని వరుసగా మూడోసారి భారీ మెజారిటీతో గెలవబోతున్నారని కర్దనూరు గ్రామ ఉప సర్పంచ్ వడ్డే కుమార్ ధీమా వ్యక్తం చేసారు. సీఎం కెసిఆర్ చేతుల మీదుగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి బిఫామ్ అందుకున్న సందర్భంగా వడ్డే కుమార్ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. ప్రభాత సూర్యుడు దిన పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో పటాన్చెరు నియోజకవర్గం నుండి గూడెం మహిపాల్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించి ముఖమంత్రి కెసిఆర్ కు బహుమతిగా అందిస్తామని అన్నారు. పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధిని గతంలో ఏ ఎమ్మెల్యే చేయలేని పనులను వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా ఉంటూ పటాన్చెరు నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి పరచారని పేర్కొన్నారు. గూడెం చేసిన అభివృద్ధి ఆయన విజయానికి సోపానం కానున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గం పరిధిలోని పటాన్చెరు, రామచంద్రపురం, అమీర్ పూర్, గుమ్మడిదల, జిన్నారం మండలాలలో గత పది సంవత్సరాల నుండి ఎవరు ఊహించని రీతిలో అభివృద్ధి జరిగిందని అన్నారు. ప్రతి గ్రామంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించారని, నియోజకవర్గం లోని అన్ని మున్సిపాలిటీల్లో అధిక నిధులు కేటాయించి శరవేగంగా అభివృద్ధిని చేసారని తెలిపారు. మంత్రి హరీష్ రావు తో కొట్లాడి మరి భారీ స్థాయిలో నిధులను తీసుకొచ్చి పటాన్చెరు నియోజకవర్గాన్ని రోల్ మోడల్ నియోజకవర్గంగా నిలబెట్టిన ఘనత గూడెం మహిపాల్ రెడ్డి దేనని కొనియాడారు. పటాన్చెరు పట్టాన కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుకు శక్తివంచన లేకుండా పోరాడి, సీఎం కెసిఆర్ తో శంకుస్థాపన చేయించి, వైద్యాన్ని ప్రజలకు మరింత చేరువ చేసాడని పేర్కొన్నారు. అందుకు నియోజకవర్గ ప్రజలు మహిపాల్ రెడ్డిని గుండెల్లో పెట్టుకుంటారని అన్నారు. మైనారిటీల అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిదని గుర్తుచేశారు. ఈ సందర్భంగా టికెట్ ఆశించి భంగపడ్డ బిఆర్ఎస్ రెబల్ నేత నీలం మధు అంశాన్ని ప్రస్తావన తీసుకురాగా..ప్రస్తుతానికి మా గూడెం మహిపాల్ రెడ్డి బీఫామ్ పొందడంతో సందిగ్ధతలు తొలగిపోయాయని తెలిపారు. నీలం మధు పార్టీకి అత్యంత విధేయుడని, మధుతో పార్టీ పెద్దలు చర్చలు జరుగుతున్నారని, త్వరలోనే పరిస్థితులు సద్దుమనిగి ,119 స్థానాల్లో పటాన్చెరు నియోజకవర్గాన్ని గెలుపొందే స్థానాలోనే మొదటి స్థానంలో నిలబెడుతామేని వడ్డే కుమార్ పేర్కొన్నారు.

## 17-ఏ పై సుప్రీం కోర్టులో వాదనలు



న్యూఢిల్లీ- ప్రభాత సూర్యుడు

టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్క్వాష్ పిటీషన్ పై నేడు సుప్రీంకోర్టులో తీర్పు వెల్లడైంది. అవినీతి నిరోధకచట్టంలోని సెక్షన్ 17ఏ కింద గవర్నర్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండా ప్రతిపక్షనేతను అరెస్ట్ చేశారంటూ చంద్రబాబు తరపున ఆయన న్యాయవాదులు సుప్రీంకోర్టులో సెప్టెంబర్ 23న స్పెషల్ లీవ్ పిటీషన్ ను దాఖలు చేశారు. సరైన మార్గదర్శకాలు పాటించకుండా చంద్రబాబును అరెస్ట్ చేసిన కారణంగా ఆయనపై మోపిన స్కిల్ డెవలప్మెంట్ కేసును కొట్టేయాలంటూ దాఖలైన పిటీషన్ పై మధ్యాహ్నం 2 గంటలకు జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం ముందుకు వచ్చింది.చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, ఏపీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్‌రోహత్గీ వాదనలు

మిగతా 2లో

# 10 పథకాలతో బీఎస్పీ మ్యానిఫెస్టో

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

**ఆరు గ్యారంటీలు అంటూ కాంగ్రెస్ ప్రజల్లోకి వెళ్తుండగా.. కేసీఆర్ కూడా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో రిలీజ్ చేసి.. ప్రచారం మొదలుపెట్టారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు చూస్తుంటే.. ప్రజల్ని ఆకర్షించటానికి హోరాహోరీగా పథకాల రూపకల్పన చేసినట్టు కనిపిస్తోంది. ఈసారి తెలంగాణ ఎన్నికలు సంక్షేమం చుట్టూనే తిరిగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇక బీజేపీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించాల్సి ఉంది. ఇది ఇలా ఉంటే.. బీఎస్పీ మేనిఫెస్టోను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇవాళ విడుదల చేశారు. 10 పథకాలతో బీఎస్పీ మేనిఫెస్టో విడుదలయ్యింది. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా మేనిఫెస్టో విడుదల చేశారు.**

**10 పథకాలతో మేనిఫెస్టో..**

1 ) కన్సీ యువ సర్కార్
2 ) బహుజన రైతు ధీమా
3 ) పూలే విద్యా దీవెన
4 ) బ్లూ జాబ్ కార్డు
5) దొడ్డి కొమరాయ్య భూమి హక్కు
6 ) నూరేళ్లు ఆరోగ్య ధీమా
7 ) చాకలి ఐలమ్మ మహిళా జ్యోతి
8 ) వలస కార్మికులు సంక్షేమ నిధి
9 ) భీమ్ రక్షణ కేంద్రం
10 ) షేక్ బందగీ గృహ భరోసా

బీఎస్పీ మేనిఫెస్టోలోని కొన్ని **అంశాలు**..

1.కాన్షి యువ సర్కార్ పథకం కింద యువతకు అయిదు ఏళ్లలో 10 లక్షల ఉద్యోగాలు. అందులో మహిళలకు 5 లక్షల ఉద్యోగాలు. షాడో మంత్రులుగా విద్యార్థి నాయకులు.

2.బహుజన రైతు ధీమా ప్రతి పంటకు కనీస మద్దతు ధరతో కొనుగోలు, రైతులకు విత్తనం నుండి విక్రయం వరకు కచ్చితమైన ప్రభుత్వ రాయితీ, ధరణి పోర్టల్ రద్దు చేస్తాము.

3. దొడ్డి కొమురయ్య భూమి హక్కు పథకం కింద భూమి లేని ప్రతి పేద కుటుంబానికి 1ఎకరం భూమి, మహిళలపేరిట పట్టా.

4.చాకలి ఐలమ్మ మహిళ జ్యోతి పథకం కింద మహిళ కార్మికులు, రైతులకు ఉచిత వాషింగ్ మిషన్, స్మార్ట్ ఫోన్, డ్రైవింగ్ శిక్షణ, అంగన్వాడీ, ఆశ వర్కర్ల ఉద్యోగుల క్రమబద్ధీకరణ. మహిళ సంఘాలకు ఏటా ఒక లక్ష రూపాయలు.

5. బీమ్ రక్ష కేంద్రాలు.వృద్ధులకు హాస్టల్,

మిగతా 2లో

# కాంగ్రెస్ అధికారంలోకొస్తే రైతులకు మళ్లీ కష్టాలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రాంతానికి ఏర్పడే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. ఆపద మొక్కులు మొక్కే వారు చాలా మంది వస్తుంటారు. ఒక పెద్ద ప్రమాదం పొంచి ఉన్నది. రైతు సోదరులను హెచ్చరిస్తున్నా. మూడు సంవత్సరాలు రాత్రింబవళ్లు కష్టపడి ధరణి పోర్టల్ తీసుకొచ్చాం. రైతుల భూములు క్షేమంగా ఉండాలి. కౌలుకు ఇచ్చినంత మాత్రాన ఇంకోకరి పరం కావొద్దు అని ధరణిని తీసుకొచ్చాం. రిజిస్ట్రేషన్లు పావుగంటలో అయిపోతున్నాయి. ధరణి వల్ల 98 శాతం మంది రైతులకు మేలు జరిగింది. కాంగ్రెస్ పార్టీ భుజం మీద గొడ్డలి పెట్టుకుని రెడీగా ఉంది. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ కూడా ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ధరణిని తీసి బంగాళాఖాతంలో విసిరేస్తారట. మళ్లీ వీఆర్‌వోలు, గిర్దావర్‌లు వాని భూమి వీనికి రాసి, వాని భూమి ఇంకోకరికి రాసి, మళ్లీ రైతులను కోర్టుల చుట్టు తిప్పే పరిస్థితి వస్తుంది. మీ మీద వీఆర్వో, గిర్దారవ్, డిప్యూటీ తహసీల్దార్, తహసీల్దార్, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్, జిల్లా కలెక్టర్, రెవెన్యూ సెక్రటరీ, సీసీఎల్ఏ, రెవెన్యూ మంత్రి ఉండేవారు. వీరిలో ఒకరికి కోపమొచ్చినా రైతు భూమి ఆగమయ్యేది. కానీ ఇవాళ ఆ అధికారం తీసేసి రైతులకే అధికారం ఇచ్చాం. మీ బొటన వేలి ప్రమేయం లేకుండా.. భూమి ఇతరులకు పోయే అవకాశం లేదు. మీ భూమి హక్కులు మీ బొటనవేలితోనే మారుతాయి. ఈ సిగ్గుమాలిన కాంగ్రెస్ మాటలు నమ్మకండి.. ఇవాళ ధరణి పుణ్యం వల్ల పల్లెలు ప్రశాంతంగా ఉన్నాయి. ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్న ప్రమాదం వచ్చి నెత్తిన పడుతది. మళ్లీ కథ మొదటికి వస్తది.. చాలా అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాను. అనేక రంగాల్లో.. మనం నంబర్‌వన్‌గా ఉన్నాం అని కేసీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

# 10 పథకాలతో బీఎస్పీ మ్యానిఫెస్టో

(మొదటిపేజీ తరువాయి)

ఆహారం, ఉచిత వైద్యం, రక్ష కేంద్రాల్లో వికలాంగులకు, ఒంటరి మహిళలకు తోడ్పాటు.

6. ఫూలే విద్యా దీవెన పథకం కింద మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్, ప్రతి మండలం నుంచి ఏటా 100 మంది విద్యార్థులకు విదేశి విద్య డాట, o1 కోడింగ్ లో శిక్షణ
7. బ్లూ జాబ్ కార్డు పథకం కింద పల్లె, పట్టణాల్లో 150 రోజుల ఉపాధి హామీ, రోజు కూలీ 350 ఇస్తాము, కూలీలకు ఉచిత రవాణా, ఆరోగ్య, జీవిత భీమా.
8. నూరేళ్ళ ఆరోగ్య ధీమా పథకం కింద ప్రతి కుటుంభానికి 15 లక్షల ఆరోగ్య భీమా ప్యాకేజ్. ఏటా 25,000కోట్లతో పౌష్టికాహార, ఆరోగ్య బడ్జెట్.
9. వలస కార్మికుల సంక్షేమ నిధి పథకం కింద 5,000 కోట్ల నిధితో గల్ఫ్ కార్మికులకు సంక్షేమ బోర్డు వలస కార్మికులకు వసతి గిగ్ కార్మికులు లారి, ట్యాక్సీ డ్రైవర్ లకు 600 సబ్సిడీ క్యాంటీన్ లు.
10. షేక్ బందగీ గృహ బరోసా పథకం కింద ఇళ్లు లేని వారికి 550 గజాల ఇంటి స్థలం ఇళ్లు కట్టుకునే వారికి 6 లక్షల సహాయం. ఇంటి పునర్మిరానికి 1.5 లక్షల సహాయం.

# అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ లో చేరికలు

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**జగిత్యాల - ప్రభాత సూర్యుడు:** తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న రాష్ట్ర అభివృద్ధి తీసుకువచ్చిన ప్రజా సంక్షేమ పథకాలను చూసి పలువురు కాంగ్రెస్, బిజెపి పార్టీ ప్రజ ాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతు న్నారని నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. జగిత్యాల పట్టణ వంజారి సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు పోతునుక మహేష్ ,ప్రధాన కార్యదర్శి లవంగ రాజేందర్, కార్యవర్గ సభ్యులు, బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర మెంబర్ దావనపల్లి జ్ఞానేశ్వర్ తోపాటు ఆయన అనుచరులు బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే డాక్టర్.సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరగా వారిని ఎమ్మెల్సీ కవిత కండువా కప్పి ఆహ్వానించారు.. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలు ప్రజలకు తీసుకెళ్లాలని ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు వివరించాలని రానన్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలు పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ ఛైర్మెన్ దావా వసంత సురేష్,లైబ్రరీ ఛైర్మెన్ డా చంద్ర శేఖర్ గౌడ్ ,మున్సిపల్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ ,పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్ ,ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు,పట్టణ బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు. జగిత్యాల పట్టణ మైనార్టీ యువ నాయకులు అసద్ బీఆర్ఎస్ జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డా.సంజయ్ కుమార్ కు ఎన్నికల ఖర్చు నిమిత్తం రూపాయలు10 వేలు చెక్కును ఎమ్మెల్సీ కవిత చేతుల మీదుగా అందజేశారు..



# 17-ఏ పై సుప్రీం కోర్టులో వాదనలు

(మొదటిపేజీ తరువాయి)

వినిపించనున్నారు. శుక్రవారం కోర్టు పనివేళలు ముగిసే టైమ్ కి రాష్ట్ర ప్రభుత్వ వాదనలను వినిపించటం ముకుల్ రోహత్గీ పూర్తి చేయలేదు. కనుక ఈ రోజు మధ్యాహ్నం వాదనలు ఆయనతోనే ప్రారంభం కానున్నాయి. తన వాదనలను పూర్తిచేయడానికి మరో అరగంట సమయం కావాలని గత విచారణ సమయంలోనే ఆయన ధర్మాసనానికి చెప్పుకున్నారు.రోహత్గీ వాదనలు పూర్తయిన వెంటనే సాల్వే కౌంటర్ వాదనలు ప్రారంభించనున్నారు. మంగళవారం సాయంత్రానికల్లా ఇరు పక్షాల వాదనలు పూర్తి అవుతాయి.మరి ఆ తర్వాత ధర్మాసనం తీర్పు ఇస్తుందా..లేదా తీర్పు రిజర్వ్ చేసి మరో తేదీ చెబుతుందా..చూడాలి. హైకోర్టులో తాను దాఖలుచేసిన క్వాష్‌పిటిషన్‌ను కొట్టేస్తూ ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసరెడ్డి గత నెల 22న ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ చంద్రబాబు సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలుచేసిన విషయం తెలిసిందే. ఈ కేసు విచారణ సెప్టెంబర్ 23వ తేదీ నుంచి వాయిదాలతో కొనసాగుతూ వస్తోంది.

**చంద్రబాబు ఆరోగ్యంపై పిటిషన్**

రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై విజయవాడలోని ఏసీబీ కోర్టును కుటుంబసభ్యులు ఆశ్రయించారు. చంద్రబాబు హెల్త్ రిపోర్ట్ ఇవ్వాలని కోర్టును కోరారు. ఈ మేరకు కుటుంబసభ్యుల తరపున చంద్రబాబు తరపు న్యాయవాదులు పిటిషన్ దాఖలు చేశారు. చంద్రబాబు ఆరోగ్యంపై వైద్యులు నివేదిక ఎప్పటికప్పుడు కుటుంబసభ్యులకు ఇవ్వాలని పిటిషన్‌లో కోరారు. వైద్యులు రిపోర్ట్స్ ఇవ్వడానికి నిరాకరించారని చంద్రబాబు లాయర్లు పిటిషన్‌లో పేర్కొన్నారు.చంద్రబాబు ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన రిపోర్ట్స్ మెయిల్‌లో వచ్చాయని ఏసీబీ కోర్టు జడ్జి తెలిపారు. ఫిజికల్ కాపీ అందిన తర్వాత ఇస్తామని చంద్రబాబు లాయర్లకు జడ్జి చెప్పారు. చంద్రబాబు ఆరోగ్యానికి సంబంధించి వైద్యులు తమకు నివేదిక ఇవ్వలేదని, ఈ నెల 12న పరీక్షలు నిర్వహించిన తర్వాత జైలు అధికారులు కూడా తమకు ఎలాంటి రిపోర్ట్ ఇవ్వలేదని పిటిషన్‌లో పొందుపర్చారు. అధికారులు చెప్పిన అంశాలతోనే రిపోర్ట్ ఇస్తున్నారని కుటుంబసభ్యులు పిటిషన్ దాఖలు చేశారు. చంద్రబాబు ఆరోగ్యంపై కుటుంబసభ్యులతో పాటు పార్టీ శ్రేణుల్లో ఆందోళన నెలకొందని తెలిపారు. ఈ పిటిషన్‌పై ఇవాళ విచారణ చేపడతామని ఏసీబీ కోర్టు తెలిపింది.అయితే చంద్రబాబు ఆరోగ్యంపై గత కొంతకాలంగా ఏపీలో వివాదం నడుస్తోంది. చంద్రబాబు బరువు తగ్గారని కుటుంబసభ్యులు చెప్పగా.. ఒక కేజీ బరువు పెరిగినట్లు జైలు అధికారులు చెబుతున్నారు. చంద్రబాబు శరీరం రంగు మారిందని, చర్మంపై దద్దుర్లు, అలెర్జీ వచ్చినట్లు రాజమండ్రి ప్రభుత్వ వైద్యులు ఇచ్చిన రిపోర్ట్ కలకలం రేపింది. చంద్రబాబును చల్లని వాతావరణం ఉంచాలని వైద్యులు సూచించారు. అలాగే పలు రకాల మెడిసిన్స్ కూడా సిఫార్సు చేశారు. ఈ క్రమంలో చంద్రబాబుకు జైల్లో ఏసీ కల్పించాలని ఏసీబీ కోర్టులో బాబు లాయర్లు పిటిషన్ వేశారు. దీంతో బాబుకు ఏసీ సౌకర్యం కల్పించాలని జైలు అధికారులకు ఏసీబీ కోర్టు ఆదేశాలు జారీ చేసిందిచంద్రబాబుకు ప్రమాదకర స్టెరాయిడ్స్ ఇస్తున్నారని నారా లోకేష్ వ్యాఖ్యానించగా.. తన భర్తను చంపేందుకు కుట్ర చేస్తున్నారని చంద్రబాబు సతీమణి భువనేశ్వరి చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపాయి. దీంతో చంద్రబాబుకు వైద్య పరీక్షలు, చికిత్స అందించేందుకు రాజమండ్రి గవర్నమెంట్ హాస్పిటల్ సూపరిటెండెంట్ ప్రత్యేక వైద్యుల బృందాన్ని నియమించారు.

ఈ బృందం జైలుకు చేరుకుని బాబును పరీక్షించింది. బాబు ఆరోగ్యం తీవ్రంగా ఉందని వైద్యులు రిపోర్ట్ ఇవ్వడంతో మెరుగైన చికిత్స కోసం రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలిస్తారనే ప్రచారం కూడా జరిగింది. ఈ మేరకు ప్రత్యేక వీవీఐపీ గదిని కూడా సిద్ధం చేసినట్లు వార్తలొచ్చాయి. కానీ ఆస్పత్రికి తరలించాల్సిన అవసరం లేదని, చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉందని జైలు అధికారులు తెలిపారు. చంద్రబాబు ఆరోగ్యం నిలకడగా ఉందంటూ ఆదివారం హెల్త్ బులిటెన్ కూడా విడుదల చేశారు. వైద్యులు ఎప్పటికప్పుడు బాబుకు టెస్ట్‌లు చేస్తున్నారని, మెడిసిన్స్ కూడా సిఫార్సు చేస్తున్నారని తెలిపారు. కోర్టు ఆదేశాలతో చంద్రబాబుకు ఏసీ కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

# అధికారమే లక్ష్యంగా పార్టీల మార్పు

- జిల్లాలో భారీగా రాజకీయ నాయకుల పార్టీల దూకుడు
- బీఆర్ఎస్‌కు దెబ్బ మీద దెబ్బ
- క్రమంగా పుంజుకుంటున్న బిజెపి
- సందిగ్ధంలో కాంగ్రెస్

**నిజామాబాద్- ప్రభాత సూర్యుడు**




ఎలక్షన్స్ దగ్గర పడటంతో జిల్లాలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి... అధికామే లక్ష్యంగా రాజకీయ నాయకులు గోడ మీద ఫోటోలు మార్చినంత ఈజీగా పార్టీలు మారుస్తున్నారు. పార్టీలో తమకు టికెట్ వచ్చే అవకాశాలు లేవని తెలియగానే పార్టీలు మారుతున్నారు. ఎన్నో ఎళ్లుగా పార్టీని నమ్ముకుని సేవలు చేస్తు, జెండాలు మోసిన నాయకులు కొందరైతె, అధికారమే లక్ష్యంగా పనిచేసిన అవకాశవాదులు కొందరు. దీనితో జిల్లాలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి.

**బీఆర్ఎస్‌కు దెబ్బ మీద దెబ్బ**

బోధన్‌లో బీఆరెస్ పార్టీ సీనియర్ నేత, తన భార్య మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బోధన్‌లో ఎమ్మెల్యే ఆగడాలు, నరకయాతన భరించలేకే పార్టీ వీడుతున్నట్టు శరత్‌రెడ్డి ప్రకటించారు. అర్బన్‌లో మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత .. బీఆరెస్ పార్టీకి రాజీనామా చేశారు.. ఈ పరిణామం అర్బన్ రాజకీయాల్లో సంచలనం రేపుతోంది. రాహుల్ గాంధీ నిజామాబాద్ పర్యటనను వేదిక చేసుకొని కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటారనితెలుస్తోంది. అర్బన్ టికెట్ ఆశించిన విఫలమైన మహేష్ కుమార్ గౌడ్ ఆకుల లలిత టికెట్ కోసం డిల్లీ లెవెల్‌లో ట్రై చేస్తున్నారని వస్తున్న ప్రచారం నిజమేనని తెలుస్తోంది. దాదాపుగా అర్బన్ టికెట్ ఆకుల లలితకు కన్‌ఫాం అయినట్టుగా రాజకీయ వర్గాల వినికిడి. ఎమ్మెల్సీ కవిత ఇన్చార్జిగా ఉన్న రెండు నియోజకవర్గాల్లో ఒకేసారి కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. జరగబోయే ప్రమాదాన్ని ముందే గ్రహించినా ఇటు కవిత గానీ, అటు అధిష్టానం గానీ ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు, బుజ్జగింపు చర్యలు తీసుకోకపోవడం బీఆరెస్ పార్టీ ఈ కీలక సమయంలో మరింత నష్టపోయేలా చేసిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**క్రమంగా పుంజుకుంటున్న బిజెపి**

ఇటు బీఆర్ఎస్ అటు కాంగ్రెస్ వారివారి సమీకరణాలలో బిజీగా ఉంటే బీజేపీ మాత్రం తన పనిని చకచక కానిచ్చెస్తోంది. ఇప్పటికే నిజామాబాద్ అర్బన్ టికెట్ ధన్‌పాల్ సూర్యనారాయణకు దాదాపు కన్‌ఫామ్‌గా భావించడంతో... చాపకింద నీరులా బిజెపి ప్రచారంలో దూసుకుపోతోంది. ధన్‌పాల్ సూర్యనారాయణ వైశ్య సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అయినప్పటికి సమాజంలోని అన్ని వర్గాలకు అతను సుపరిచితుడు. రాజకీయాలకు అతీతంగా అతను చేసిన సామాజిక సేవకు గుర్తింపుగా నియోజక వర్గంలోని ప్రజలు ముఖ్యంగా యువత అతని వెంట ఉన్నట్టు కనిపిస్తోంది. అంతే కాకుండా ఎంపి అరవింద్ సహకారం దాంతో పాటు ఇటీవల ప్రకటించిన పసుపు బోర్డ్, మోడీ నిర్వహించిన బహిరంగ సభ బిజెపి యొక్క విజయావకాశాలనను మెరుగుపరిచే అంశాలని చెప్పుకోవచ్చు. జిల్లాలోని మిగతా నియోజకవర్గాలలో కూడా బిజెపి నాయకులు ప్రచారంలో ముందున్నారు. కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థులను నిజామాబాద్ అర్బన్, రూరల్‌లలో ప్రకటించక పోవడంతో కొంత గందరగోల పరిస్థితులు నెలకొన్నప్పటికి మిగతా చోట్ల ప్రచారంలో పైచేయి గానే ఉన్నట్లు పార్టీ క్యాడర్ భావిస్తోంది.

**సందిగ్దంలో కాంగ్రెస్**

జిల్లాలో అభ్యర్థులను ప్రకటించడంలో కాంగ్రెస్ పార్టీ మల్లగుల్లాలు పడుతోంది. బోధన్ నుంచి మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి, ఆర్మూర్ నుంచి వినయ్ రెడ్డి, బాల్కొండ నుంచి సునీల్‌రెడ్డిల పేర్లు డిక్లేర్ చేశారు. నిజామాబాద్ అర్బన్ నుంచి డీఎస్ తనయుడు, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, ఆర్మూర్ నుంచి గోర్త రాజేందర్‌కు మొదటి లిస్ట్‌లో స్థానం దక్కలేదు. నిజామాబాద్ రూరల్‌లో మండవ వెంకటేశ్వరరావు వస్తాడనే ప్రచారం కొనసాగుతున్నది. అర్బన్‌లో ఆకుల లలితకు ఇస్తే మున్నూరుకాపులకు కొంత ఊరట లభించనున్నది. కానీ ఆకుల లలిత టికెట్ పై ఇంకా క్లారిటీ లేదు. మరోవైపు ఓ మైనార్టీ నేత కూడా అర్బన్ టికెట్ రేసులో కీలకంగా ఉన్నాడు. అయితే అతనికి ఇస్తే బీజేపీ గెలుపు మరింత సులవవుతుందనే సర్వే రిపోర్టుతో అర్బన్ బీసీకే ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం యోచిస్తోంది.

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం నుండి మండవ వెంకటేశ్వర్ రావుకి టికట్ విషయంలో ఇప్పుడు గందరగోళ పరిస్థితి నెలకొంది. ఇద్దరు నాయకుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి, నగేశ్ రెడ్డి లు ఇద్దరూ మండవ రాకను వ్యతిరేకిస్తూ నియోజకవర్గంలో ఆందోళనలకు దిగారు. ఇస్తే గిస్తే మాలో
ఎవరికో ఒకరికి ఇవ్వాలి.. ఈ ఆంధ్ర నాయకుడు మధ్యలో ఎక్కడ్నుంచి వచ్చాడంటూ మండవ సీనియారిటీని, అధిష్టానం నిర్ణయాన్ని చీ కొడుతున్నారు. మొత్తం మీద కాంగ్రెస్‌లో టికెట్ విషయంలో ఎప్పటిలాగే అలకలు, నిరసనలు మొదలైనాయి.... వీటన్నింటిని అధిగమించి పార్టీ టికెట్ ఎవరికి వస్తాయో వేచిచూడాల్సిందే....

# 2040లోగా చంద్రుడి మీదకు భారతీయ వ్యోమగామి

## శాస్త్రవేత్తలను కోరినట్లు ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు**




: భారతీయ వ్యోమగామిని 2040లోగా చంద్రుడి మీదకు పంపేందుకు ప్రణాళికలు రూపొందించాలని శాస్త్రవేత్తలను ప్రధాని మోదీ కోరినట్లు తెలుస్తోంది. 2035లోగా భారతీయ స్పేస్ స్టేషన్‌ను నిర్మించాలని కూడా ఆయన శాస్త్రవేత్తలను కోరినట్లు ఓ ప్రకటన ద్వారా వెల్లడైంది. గగన్‌యాన్ మిషన్ సంసిద్ధతపై రివ్యూ మీటింగ్ జరిగిన సమయంలో ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. అక్టోబర్ 21వ తేదీన ఉదయం ఏడు గంటలకు శ్రీహరికోట నుంచి గగన్‌యాన్ మిషన్‌కు చెందిన మాడ్యూల్‌ను పరీక్షించనున్నారు. భవిష్యత్తు రోదసి కార్యక్రమాల గురించి ప్రధాని మోదీ ఆ సమావేశంలో దిశానిర్దేశం చేశారు. వీనస్ ఆర్బిటార్ మిషన్, మార్స్ ల్యాండర్ గురించి ఆ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. 2035లో భారతీయ అంతరిక్ష స్టేషన్ ఏర్పాటు చేయాలని, 2040లోగా చంద్రుడి మీదకు భారతీయ వ్యక్తిని పంపాలని, దీనికి సంబంధించిన కార్యాచరణను అంతరిక్ష శాఖ డెవలప్ చేస్తుందని ప్రధాని తెలిపారు.

# 21న గగన్ యాన్

**బెంగళూరు- ప్రభాత సూర్యుడు**

అంతరిక్షంలోకి వ్యోమగాముల్ని పంపే గగన్‌యాన్ మిషన్ లో అక్టోబర్ 21న కీలక అడుగు ముందుకు పడనుంది. టీవీ-డీ1 టెస్ట్ ఫ్లయిట్‌ను అక్టోబర్ 21వ తేదీన నిర్వహించనున్నారు. ఆ రోజున ఉదయం 7 గంటల నుంచి 9 గంటల మధ్య సమయంలో పరీక్ష చేపట్టే అవకాశాలు ఉన్నట్లు ఇస్రో తెలిపింది. శ్రీహరికోటలోని షార్ కేంద్రం నుంచి టీవీ-డీ1 టెస్ట్ ఫ్లయిట్ నిర్వహించనున్నారు. క్రూ మాడ్యూల్‌ను అంతరిక్షంలోకి పంపడం.. ఆ తర్వాత సురక్షితంగా భూమికి తీసుకురావడానికి సంబంధించిన టెస్ట్ చేయనున్నారు. పీడనం లేని క్రూ మాడ్యూల్‌లో వ్యోమగాములను నింగిలోకి పంపించనున్నారు. అయితే ప్రస్తుతం చేయనున్న పరీక్షల్లో ఈ క్రూ మాడ్యూల్‌ను అంతరిక్షంలోకి సురక్షితంగా పంపి.. అక్కడి నుంచి సేఫ్‌గా బంగాళాఖాతంలో ల్యాండ్ చేయనున్నారు. అక్కడి నుంచి ఇండియన్ నేవీ ఆ మాడ్యూల్ మిషన్‌ను తీసుకురానున్నట్లు ఇస్రో వెల్లడించింది. గగన్‌యాన్ ప్రాజెక్టులో కీలకమైన క్రూ మాడ్యూల్ పరీక్షకు ఇస్రో సిద్ధమైంది. క్రూ మాడ్యూల్ టీవీ-డీ1ను లాంచింగ్ కోసం ఇటీవల కాంప్లెక్స్‌కు తీసుకువచ్చింది. పీడనం లేనటువంటి క్రూ మాడ్యూల్ లోనే వ్యోమగాములు నింగిలోకి వెళ్తారు. ఈ పరీక్ష సమయంలో ఆ మాడ్యూల్ బంగాళాఖాతంలో ల్యాండ్ అవుతుంది. సముద్రం నుంచి ఇండియన్ నేవీ ఆ మాడ్యూల్ మిషన్‌ను భూమ్మీదకు తీసుకువస్తుంది. టీవీ-డీ1మాడ్యూల్ నిర్మాణం తుది దశలో ఉందని, ఈ మాడ్యూల్ 17 కిలోమీటర్ల ఎత్తుకు వెళ్లిన తర్వాత అబార్ట్ సీక్వెన్స్‌లో భాగంగా మళ్లీ భూమి మీదకు వస్తుందని ఇస్రో తెలిపింది. పారాచూట్ల సాయంతో టీవీ-డీ1 దిగుతుంది. శ్రీహరికోట నుంచి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న సముద్ర ప్రాంతంలో ఆ మాడ్యూల్ ల్యాండ్ కానుంది.

# అభివృద్ధి సంక్షేమం బీఆర్ఎస్ తోనే సాధ్యం

**కోరుట్ల - ప్రభాత సూర్యుడు:** అభివృద్ధి ,సంక్షేమం బీఆర్ఎస్ తోనే సాధ్యమని కోరుట్ల బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్ అన్నారు.. మంగళవారం పట్టణంలోని మాదాపూర్ కాలనీలో మహిళలు, వివిధ పార్టీల నాయకులు భారీ ఎత్తున బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నచ్చి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కి మద్దతుగా మైనార్టీ నాయకుడు ఎస్ కే. వాజీద్ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.. వారికి అన్నం అనిల్ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు.. ఈ సందర్భంగా అన్నం అనిల్ మాట్లాడుతూ భారత దేశంలో బిజెపి,కాంగ్రెస్ పాలించే రాష్ట్రాల కన్నా అత్యధిక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సీఎం సహాయ నిధి వంటి పథకాలు ప్రవేశపెట్టి పంపిణీ చేయడం జరిగిందని పేదల పక్షపాతి ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు.

# మ్యానిఫెస్టో సూపర్

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ భవన్‌లో సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ఆదివారం విడుదల చేసిన విషయం తెలిసిందే. రైతుబంధు దశలవారీగా రూ. 16 వేలు పెంపు, పింఛన్ కూడా దశలవారీగా రూ. 5 వేలు పెంపు, తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్నవారందరికీ కేసీఆర్ బీమా, మహిళలకు ప్రతీ నెలా రూ. 3 వేల భృతి లాంటి ఎన్నో కీలక హామీలను మేనిఫెస్టోలో బీఆర్ఎస్ పొందుపర్చింది. అలాగే బీపీఎల్ కుటుంబాలకు రూ. 400కే గ్యాస్ సిలిండర్, గృహలక్ష్మి పథకం కింద స్థలం ఇవ్వడంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ. 3 లక్షల ఆర్థిక సాయం, జీహెచ్ఎంపీ పరిధిలో మరో లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం లాంటి హామీలు బీఆర్ఎస్ ఇచ్చింది. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై పార్టీలన్నీ స్పందిస్తున్నాయి. ఇందులో భాగంగా సోమవారం ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ స్పందించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అద్భుతంగా ఉందని కితాబిచ్చారు. పేదల ప్రజల కోసం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టారని, బీఆర్ఎస్‌కు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని మరోసారి తెలిపారు. గత పదేళ్లల్లో పేదల కోసం కేసీఆర్ అనేక మంచి సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని, వాటి వల్ల లక్షల మంది లబ్ధి పొందారని ప్రశంసలు కురిపించారు. కేసీఆర్ మరోసారి గెలిచి హ్యాట్రిక్ సీఎం అవుతారని, ఆయనను మరోసారి గెలిపించాలని ప్రజలకు ఓవైసీ సూచించారు. కాంగ్రెస్–బీజేపీ దొందూ దొందే అని ఓవైసీ ఆరోపించారు. అయితే వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతిస్తున్నట్లు ఇటీవల ఓవైసీ ప్రకటించారు. బీఆర్ఎస్ తమ మిత్ర పక్షమేనని చెబుతూ వస్తోన్నారు. కేసీఆర్ పాలనపై పొగడ్తలు కురిపిస్తున్నారు. ఇప్పుడు ఎన్నికల నేపథ్యంలో మరోసారి బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఓవైసీ ప్రకటించడం కీలకంగా మారింది. గతంలో కేసీఆర్ మాట్లాడుతూ కూడా ఇదే విషయాన్ని చెప్పారు. ఎంఐఎం తమకు ఇప్పటికీ మిత్రపక్షమేనని అన్నారు. అలాగే మంత్రి కేటీఆర్ కూడా పలుమార్లు ఎంఐఎంతో స్నేహం కొనసాగుతుందని క్లారిటీ ఇచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం ఒక్కటేనని కాంగ్రెస్ ఆరోపణలు చేస్తూ వస్తోంది. అయినా బీఆర్ఎస్, ఓవైసీ మాత్రం తమ వైఖరి మార్చుకోలేదు. తాము మిత్రపక్షాలేనని ఇరు పార్టీలు చెబుతూ వస్తోన్నాయి. అటు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై కాంగ్రెస్, బీజేపీ తీవ్ర విమర్శలు చేస్తోన్నాయి. తాము ఇప్పటికే ప్రకటించిన ఆరు గ్యారెంటీలను కాపీ కొట్టి కేసీఆర్ మ్యానిఫెస్టో తయారుచేశారని కాంగ్రెస్ ఆరోపించింది. తాము ప్రకటించిన హామీలే బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ఉన్నాయని విమర్శలు కురిపిస్తోంది. అటు బీజేపీ కూడా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై స్పందించింది. కేసీఆర్ గత ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలనే అమలు చేయలేదని, ఇప్పుడు మరోసారి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపణలు చేస్తోన్నారు. కేసీఆర్ మాయమాటలను ప్రజలు నమ్మవద్దని సూచిస్తోన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అంతా బోగస్ అని బీజేపీ ఆరోపిస్తోంది. అటు కాంగ్రెస్, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రకటించగా.. బీజేపీ ఇ?ంకా తమ పార్టీ మ్యానిఫెస్టోను వెల్లడించలేదు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాతనే బీజేపీ మ్యానిఫెస్టోను విడుదల చేసే అవకాశముందని తెలుస్తోంది. ప్రస్తుతం మ్యానిఫెస్టో రూపకల్పనపై బీజేపీ దృష్టి పెట్టింది.

## అసంతృప్తులను బుజ్జగిస్తున్న కారు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

నిన్న మొన్నవరకు భారతీయ రాష్ట్ర సమితి అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్‌ని విడిచి ఉండేదీ లేదు అన్నారు.. పార్టీ అంటే ప్రాణం అన్నారు.. టిక్కెట్ ఇస్తే ఏంటి లేకుంటే ఏంటి? గులాబీ జెండా నీడను వీడేది లేదు అన్నారు.. కానీ అలా టికెట్లు అనౌన్స్ అయ్యాయో లేదో.. సీన్ రివర్స్ అయింది. ఎన్నికల వేడి పెరుగుతున్న కొద్దీ వీరు వారు అవుతున్నారు. బీఆర్ఎస్ అసంతృప్తులు ఒక్కొక్కరుగా పార్టీ వీడుతున్నారు. కాంగ్రెస్ నుండి వచ్చి బీఆర్ఎస్‌లో చేరి ఎమ్మెల్సీ, కార్పొరేషన్ చైర్మన్ అయిన అర్మూర్ నాయకురాలు ఆకుల లలిత.. బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ సైతం కాంగ్రెస్ గూటికి చేరారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాబురావు పార్టీని రాజీనామా చేశారు. ఎమ్మెల్యే టిక్కెట్ మళ్లీ రాకున్నా సరే.. బీఆర్ఎస్‌లోనే ఉంటా అని ప్రకటించి మరీ కాంగ్రెస్ గూటికి చేరారు బాబురావు. అటు పఠాన్‌చెరు నేత నీలం మధు ముదిరాజ్ కూడా రాజీనామా బాటపట్టారు. మానకొండూర్ నేత ఆరెపల్లి మోహన్ కూడా పార్టీ వీడి సొంత గూటికి చేరుకున్నారు. తాజాగా కోదాడ నేత చందర్ రావు వద్దు వద్దు అంటే మల్లయ్య యాదవ్ కు టిక్కెట్ ఇచ్చారంటూ గుర్రుగా ఉన్నారు. తాజాగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు సైతం బీఆర్ఎస్‌కు షాకిచ్చారు. మాదాపూర్, హాఫీజ్‌పేట డివిజన్ల కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్, పూజిత దంపతులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు. ఇలా ఒక్కొక్కరుగా గులాబీ జెండా వీడి.. ఇతర పార్టీల వైపు అడుగులు వేస్తున్నారు. మరోవైపు అసంతృప్తితో రగులుతున్న నేతలను క్యాచ్ చేసుకునేందుకు ప్రతిపక్ష పార్టీలు కాచుకు కూర్చుకున్నాయి. అధిష్టానంపై అలక బూనిన నాయకులను కాంగ్రెస్ నేతలు కలిసి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. ఇలా బీఆర్ఎస్‌లోనే కొనసాగుతాం అని చెప్పిన నేతలు.. అంతా వేరే పార్టీల్లోకి క్యూ కట్టంపై బీఆర్ఎస్ పెద్దలు ఫోకస్ పెట్టారు. ఎవరు ఉంటారు ఎవరు పోతారు అనే దానిపై లెక్కలు వేస్తూ డ్యామేజ్ కంట్రోల్ చేసే పనిలో పడ్డారు. నియోజకవర్గాల వారీ ముఖ్యనేతలతో ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. వచ్చే సర్కార్‌లో సముచిత స్థానం కల్పిస్తామంటూ బుజ్జగింపు పర్వం చేపట్టారు.

## రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ విడుదల ?

హైదరాబాద్- ప్రభాతసూర్యుడు:

తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు రెండురోజుల్లో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. 8 నుంచి 10వ తేదీలోపు ఏ క్షణమైన షెడ్యూల్ విడుదల కావచ్చని ఈసీ వర్గాలు తెలిపాయి. తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, మిజోరం రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగాల్సి ఉన్నది. ఈ ఎన్నికల ప్రక్రియ నవంబర్ రెండోవారంలో మొదలై డిసెంబర్ మొదటి వారంలో ముగుస్తుందని ఈసీ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా వెల్లడించింది. రాజస్థాన్, తెలంగాణ, మధ్యప్రదేశ్, మిజోరంలో పోలింగ్ ఒకే దశలో నిర్వహించాలని ఈసీ ప్రాథమికంగా నిర్ణయించినట్టు సమాచారం. ఛత్తీస్గఢ్లో రెండు దశల్లో నిర్వహించనున్నట్టు తెలిసింది. 2018లో కూడా

# పసి పిల్లలకు లైంగిక విద్యపై అవగాహన

**సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లిల్లీ మేరి**

సిద్దిపేట - ప్రభాతసూర్యుడు:

మాటిమాటికి తడుముతుంటే ముద్దు చేస్తున్నారేమో అనుకుంటారు. అది రాక్షస స్పర్శ అని తెలియని పసితనం పాపం. ఏవేవో మాటలు చెబుతూ ఒంటిమీద చేతులేస్తే అది ప్రేమని సరిపెట్టుకుంటారు. వాళ్ళు అది కాటేసే కర్కశత్వమని ఆలోచించని అమాయకత్వం వారిది. ఆ పసి పిల్లలకు లైంగిక విద్యపై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లిల్లీ మేరి అన్నారు. పసికందులపై అత్యాచారం, చిన్న పిల్లలపై లైంగిక హింస, మేనమామే కోడలితో అసభ్యంగా ప్రవర్తించిన సంఘటన. ఇవన్నీ మనం పేపర్లో నిత్యం చదివేవి. చదివి కలక చెందుతాం తప్ప వీటిపై పిల్లలకి అవగాహన కల్పించాలని ఎప్పుడూ అనుకోము. ఈ దుర్ఘటనలు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లిల్లీ మేరీ ని కలిచివేసేవి. వారిపై అఘాయిత్యం జరిగిందని వారు గుర్తించలేరు. సమస్య పెద్దదైతే తప్ప ఇవి తల్లిదండ్రుల దృష్టికి రావు. వీటిని నివారించడానికి నడుము కట్టారు లిల్లీ మేరీ. ఈ అంశంపై తమ తోటి సహాధ్యాపకులతో, స్నేహితులతో, బంధువులతో చర్చలు జరిపింది ఆమె. అందులో అందరూ అవగాహన కల్పించాలని చెప్పారే కానీ దీనిపై అవగాహన కల్పిస్తున్న వారు కొద్దిమంది అని తెలుసుకుంది. ఎంతోమంది చిన్నారులు రాక్షసత్వానికి బాధితులే అని తెలుసుకుంది అన్నారు డాక్టర్ లిల్లీ మేరి.

ప్రతికూల పరిస్థితులు:

పిల్లలకు శిక్షణ ఇవ్వడానికి వెళ్ళినప్పుడు కొన్నిచోట్ల పరిస్థితి భిన్నంగా ఉండేది. మీరు పిల్లలకు లేనిపోని ఆలోచన తీసుకువచ్చి చిన్న విషయం కూడా అనుమానించేలా చేస్తున్నారు. మా పాఠశాలలో ఇవి అవసరం లేదు. మా స్కూల్లో పిల్లల్ని చాలా జాగ్రత్తగా చూసుకుంటామని వారికి సమాధానాలు ఎదురయ్యేవి. మేం పిల్లలకేం అసభ్యకర విషయాలు చెప్పము. లైంగిక హింస నుంచి వారిని వారు ఎలా కాపాడుకోవాలో శిక్షణ ఇస్తామని లిల్లీ మేరి వారిని ఒప్పించేవారు. ఇప్పటివరకు సుమారు 20 వేల మంది చిన్నారులకు దీనిపై ఉచితంగా అవగాహన కల్పించారు లిల్లీ మేరి.

**ఎలా గుర్తించాలి ..ఏం చెప్పాలి**

లైంగిక హింసకు గురైన చిన్నారులను పెద్దలు ఎలా గుర్తించాలి. పిల్లలు వారిని వారు ఎలా రక్షించుకోవాలో అవగాహన కల్పిస్తారు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఏమి గమనించాలి:

(1). పిల్లలు ఎప్పుడూ లేనివిధంగా ఎవరిని దగ్గరకు రానివ్వకపోవడం, భయము, చికాకుతో ఉండటం చురుకుదనం తగ్గటం ఇలాంటి ప్రవర్తనా పరమైన మార్పులు గుర్తించాలి. (2). తరగతి గదిలోని మాస్టారు వచ్చినప్పుడు ఇష్టపడకపోవడం. (3). ఇంటికి ఎవరైనా పెద్దలు వస్తే తలుపులు ముయ్యడం, వారికి దూరంగా వెళ్లడం వంటివి చేస్తున్న.., (4). ఎప్పుడు ఒకరి ఇంటికి వెళ్లి అక్కడికి వెళ్లడం మానేసిన ఏమి జరిగిందో అడగాలి.

ఇటువంటి విషయాలు చెప్పడానికి పిల్లలు కొన్ని సందర్భాలలో మాత్రమే ధైర్యం చేస్తారు. అందుకే వారు ఏదో చెప్పడానికి ప్రయత్నిస్తున్నప్పుడు మీరు వారిని చెప్పకుండా వారించటం, పనుంది తర్వాత చెప్పు అని అనకూడదు. మన అమ్మాయి అందంగా లేదు. ఆమెను ఎవరు లైంగిక హింసకు గురి చేస్తారని పెద్దలు భావించవద్దు.

**ఏమి నేర్పాలి:**

చిన్నతనంలోనే పిల్లలకు కళ్ళు, చెవులు, ముక్కు గురించి ఎలా చెబుతారో ..., వ్యక్తిగత శరీర భాగాల గురించి అలాగే వివరించాలి. ఈ విషయాలు పెద్దలు మాట్లాడినప్పుడే పిల్లలు వారితో మాట్లాడతారనే విషయము వారు గుర్తించాలి. తల్లిదండ్రులు పిల్లలకు మంచి స్పర్శ, చెడు స్పర్శ అంటే ఏమిటో చెప్పాలి. ఎవరైనా పదేపదే పెదాలు, ఛాతి భాగము, రహస్య భాగాలు, పిరుదులు తడుముతుంటే గట్టిగా అరవమని చెప్పాలి. అక్కడి నుంచి వెంటనే వేరే చోటికి వచ్చి పెద్దలకు జరిగింది చెప్పాలని ధైర్యం ఇవ్వాలి.

## అమరవీరుల స్థూపం దగ్గర రేవంత్ అరెస్ట్



హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు: అమరవీరుల స్థూపం దగ్గర ఉద్రిక్తత చోటు చేసుకుంది. మద్యం, డబ్బు పంపిణీ చేయకుండా ఎన్నికలకు వెళ్దామని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుకు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సవాల్ చేసిన విషయం తెలిసిందే. అమరవీరుల స్థూపం వద్ద ప్రమాణం చేద్దామని రేవంత్ సవాల్ చేశారు. ఈ మేరకు మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంటకు అమరవీరుల స్తూపం వద్దకు రేవంత్ రెడ్డి చేరుకున్నారు. దీంతో పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు అక్కడికి చేరుకున్నారు. దీంతో కాంగ్రెస్ నేతలు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఎలక్షన్ కోడ్ ఉన్నందునే అనుమతించడం లేదన్నారు పోలీసులు. దీంతో పోలీసులకు కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. మధ్యాహ్నం 12 గంటలకు సీఎల్పీ కార్యాలయానికి వచ్చి అక్కడి నుంచి ఒంటిగంటకు అమరవీరుల స్తూపం వద్దకు రేవంత్ రెడ్డి చేరుకోనున్నారు. మరోవైపు రేవంత్‌రెడ్డి నివాసానికి బోథ్ ఎమ్మెల్యే బాబూరావు రాథోడ్ వచ్చారు. బోథ్ అసెంబ్లీ టికెట్‌ను అనిల్ జాదవ్‌కు భారాస ఇచ్చిన నేపథ్యంలో.. ఆయన కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమయ్యారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం పంచకుండా అమరవీరుల స్థూపం దగ్గర ప్రమాణం చేద్దామని సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు రేవంత్ రెడ్డి.

## హ్యాట్రిక్ పై ఆ ఐదుగురు గురి

నల్గొండ - ప్రభాతసూర్యుడు:




అసెంబ్లీ ఎన్నికలకు బీఆర్ఎస్ నేతలు రెడీ అవుతున్నారు. ఉమ్మడి నల్గొండ బీఆర్ఎస్ నేతలు ఈసారి కూడా విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని భావిస్తు?న్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ నేతలు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ తమ అభ్యర్థులను ప్రకటించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పన్నెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టికెట్లు కేటాయించారు. ఈసారి అయిదుగురు ఎమ్మెల్యేలు హ్యాట్రిక్ విజయం కోసం ఎదురుచూస్తున్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి 2014 ఎన్నికల దాకా జిల్లాలో ఆ పార్టీ గెలిచిన ఒకే ఒక్క సీటు ఆలేరు. 2004 ఎన్నికల్లో డాక్టర్ కుడుదుల నగేష్ పార్టీ అభ్యర్థిగా విజయం సాధించారు. రాజకీయ వ్యూహంలో భాగంగా అప్పటి టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందరూ రాజీనామాలు చేయడంతో 2008లో ఉపఎన్నికలు జరిగాయి. ఆలేరు ఉపఎన్నికల్లో సైతం ఆయనకే విజయం దక్కింది. మళ్లీ విజయం కోసం ఆ పార్టీ దశాబ్దకాలం పాటు ఎదురుచూడాల్సి వచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో 2014లో జరిగిన తొలి ఎన్నికల్లో జిల్లాలో ఆరు స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించింది. ఈ ఆరుగురిలో 2018 ఎన్నికల్లో ఇద్దరు ఓటమి పాలైయ్యారు. నలుగురు మాత్రం రెండోసారి కూడా గెలిచారు. మళ్లీ ఇపుడు 2023 ఎన్నికల్లో మూడో విజయం కోసం ఆ నలుగురు నాయకులు వేచి చూస్తున్నారు. వీరే కాకుండా కాంగ్రెస్ నుంచి ఒకసారి, బీఆర్ఎస్ నుంచి రెండోసారి గెలిచిన ఓ ఎమ్మెల్యే సైతం మూడో విజయం కోసం క్యూలో ఉన్నారు. 2014 ఎన్నికల్లో బీఆర్ఎస్ సూర్యాపేట, తుంగతుర్తి, ఆలేరు, భువనగిరి, మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాల్లో విజయం సాధించింది. సూర్యాపేట నుంచి జి.జగదీష్ రెడ్డి, తుంగతుర్తి నుంచి గాదరి కిషోర్ కుమార్, ఆలేరు నుంచి గొంగిడి సునీత, భువనగిరి నుంచి పైళ్ల శేఖర్ రెడ్డి, మునుగోడు నుంచి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, నకిరేకల్ నుంచి వేముల వీరేశం ఆ ఎన్నికల్లో విజయసం సొంతం చేసుకున్నారు. కానీ 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ మునుగోడు, నకిరేకల్ స్థానాలను కోల్పోయింది. కానీ ఆ పార్టీ ఖాతాలో కొత్తగా 2018లోనే నాగార్జున సాగర్, దేవరకొండ, మిర్యాలగూడెం నియోజకవర్గాలు వచ్చి చేరాయి. 2014 ఎన్నికల్లో మిర్యాలగూడెంలో కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎన్.భాస్కర్ రావు కొన్నాళ్లకు గులాబీ పార్టీ కండువా కప్పుకున్నారు. 2018లో అదే స్థానం నుంచి బీఆర్ఎస్ టికెట్ పై గెలుపొందారు. ఈ ఎన్నికలకూ ఆయనకు టికెట్ దక్కింది. ఇపుడు జిల్లాలో మొత్తంగా అయిదుగరు ఎమ్మెల్యేలు వరసగా మూడో గెలుపు కోసం ఎదురు చూస్తున్నారు. సూర్యాపేట ఎమ్మెల్యే, మంత్రి జి.జగదీష్ రెడ్డి, తుంగుతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, మిర్యాలగూడెం ఎమ్మెల్యే ఎన్.భాస్కర్ రావు.. ఇలా అయిదుగురు ఎమ్మెల్యేలు హ్యాట్రిక్ విజయం కోసం ఎదురుచూస్తున్నారు.

## ఎమ్మెల్యేను అడ్డుకున్న ఆశా వర్కర్లు

సంగారెడ్డి - ప్రభాతసూర్యుడు:

సంగారెడ్డి జిల్లా జిన్నారం గుమ్మడిదల మండలంలో ఎమ్మెల్యేకు నిరసన సెగ తగిలింది. జిన్నారం గుమ్మడిదల మండలంలోని పలు అభివృద్ధి శంకు స్థాపనలు ప్రారంభోత్సవాల కార్యక్రమాలకు వచ్చిన పఠాన్ చేరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని ఆశా వర్కర్లు అడ్డుకున్నారు. పోలీసులు వారిని ఆశా వర్కర్లను పక్కకు తీసికెళ్లిపోయారు. ఆశా వర్కర్ల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నిరసన కారులు నినాదాలు చేసారు.

## ఎల్బీ నగర్‌లో పలు అభివృద్ధి పనులు

**- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**

రంగారెడ్డి - ప్రభాతసూర్యుడు

ఎల్బీనగర్ నియోజకవర్గం లో మాన్సూరబాద్ డివిజన్ ఈస్ట్ కాలనీల ఆత్మీయ సమ్మే ళనం ఎస్వీ కన్వెన్షన్ లో నిర్వహించారు. ఈ కార్య క్రమంనికి ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ యంఎల్ఏ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. పలు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం లో 974 కాలనీలు ఉన్నాయి..365 రోజులు అన్ని కాలనీ లకు అందుబాటులో ఉంటున్నానని అన్నారు. ఎన్నో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లు వెశాము..కోత్తగా 4 కోట్లు రూపాయాలతో ట్రాంక్ ల్యాన్ ఎర్పాటు చేశామని అన్నారు.??45 రోజులలో అన్ని కాలనీల్లో డ్రైనేజీ లు మరియు మంచి నిరు సమస్యతో పాటు వర్షం నీరు ఎక్కడ కూడా నిలవకుండా ఎర్పాటు చేశాం. రాష్ట్రంలో ఏ నియోజకవర్గం కూడా పెద్ద నియోజకవర్గం లెదు. మన ఎల్బీనగర్ నియోజకవర్గం ఉంది. రాబోయే కాలంలో అన్ని కాలనీల్లో అన్ని వసతులు పరిష్కారం చేస్తామని అయన అన్నారు. ఎల్బీనగర్ ను ఎవరు గుర్తు పట్టకుండా అబివృద్ధి పనులు చేశాం. నాగోల్ లోని మురుగు నీళ్ళు శుద్ధి చేస్తామని అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో సుమార్ 3000 కోట్లు తో అభివృద్ధి చేశామని అన్నారు. రాబోయే రోజుల్లో ఏ అభివృద్ధి పనులు చేయాలని ప్రణాలిక చేశామని అన్నారు.

## కేటీఆర్ క్షమాపణ చెప్పాలి

**- కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

హైదరాబాద్- ప్రభాతసూర్యుడు

గ్యాస్ సిలిండర్‌కి కాం గ్రెస్ 5వందలు అంటే కేసీఆర్ ఇప్పుడు 4వందలు అంటున్నారు. 10పదేళ్లుగా ప్రభుత్వంలో ఉన్న కేసీఆర్ కు ఎందుకు ఆలోచన రాలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 100రోజుల్లోనే 6గ్యారంటీ స్కిమ్స్ అమలు అవుతాయి. కాంగ్రెస్ పథకాలను కేసీఆర్ కాపీ కొట్టారు. హరీష్ రావు, కేటీఆర్ తప్ప ఎవరైనా మంత్రులు వాళ్ళ సెగ్మెంట్ దాటుతున్నారా? మంత్రులు అంతా డమ్మీలు అయ్యారు. రాష్ట్రంలో అమ్మాయిల ఆత్మహత్యలు దుర దృష్టకరం. ప్రవళిక, ప్రీతీ ఘటనలు బాధాకరం. కేటీఆర్ అధికారం అడ్డుపెట్టుకొని ఇష్టం వచ్చినట్లు మాట్లాడు తున్నారని అన్నారు. ప్రవల్లిక విషయంలో కేటీఆర్ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి. చనిపోయిన అమ్మాయి పై అభాండాలు ప్రభుత్వం వేస్తోంది. కేసీఆర్ చీకటి పరిపాలన 45రోజుల్లో మునిగిపోతుంది. డిసెంబర్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతోంది. కాంగ్రెస్ నాయకులకు పదవుల కోసం ప్రభుత్వం కాదు.. ప్రజలకు న్యాయం కోసం రాబోతోందని అన్నారు. వైఎస్సార్ ఫీజు రియాంబర్స్ మెంట్ ఇచ్చి ఉచిత చదువు విద్యార్థులకు అందించారు. వైఎస్సార్ ఫీజు రియాంబర్స్ మెంట్ ఇప్పుడు బంద్ అయిపోయిందని అన్నారు.

## కాంగ్రెస్ మొదటిఉద్యోగం హామీ

హైదరాబాద్- ప్రభాతసూర్యుడు:

నాంపల్లికి చెందిన వికలాంగ (మరగుజ్జు) అమ్మాయి రజనీకి మొదటి ఉద్యోగం హామీ రేవంత్ రెడ్డి ఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొదటి ఉద్యోగం ఇస్తామని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన రజనీ తనకు ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగం కూడా రావడం లేదన్న బాధను రేవంత్తో చెప్పారు. రజనీ పేరు తో కాంగ్రెస్ గ్యారెంటీ కార్డును రేవంత్ స్వయంగా నింపారు.

## మహిళా కండక్టర్ ఆత్మహత్య

**- ఎమ్మెల్సీ కవితను స్వాగతం పలికిన ప్రజా ప్రతినిధులు**

జగిత్యాల - ప్రభాత సూర్యుడు



జగిత్యాల జిల్లా కేంద్రంలో బతుకమ్మ సంబరాలకు విచ్చేసిన భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితకి ఎమ్మెల్యే డాక్టర్.సంజయ్, జడ్పీ ఛైర్మెన్ దావా వసంత దంపతులు డా.సంజయ్ కుమార్ రాధిక, దావా వసంత సురేష్,లైబ్రరీ ఛైర్మెన్ డాక్టర్.చంద్ర శేఖర్‌గౌడ్‌లు మొక్కను అందజేసి స్వాగతం పలికారు.

### రాచకొండ పరిధి ఎల్బీనగర్‌లోని

## ఆర్టీసీ మహిళ కండక్టర్ మృతి

రంగారెడ్డి - ప్రభాత సూర్యుడు : రాచకొండ పరిధి ఎల్బీనగర్ లోని



ఆర్టీసీ మహిళ కండక్టర్ గంజి శ్రీవిద్య (48) ఆత్మహత్య చేసుకుంది. గత కొంతకాలంగా ఆమె బండ్లగూడ డిపోలో విధులు నిర్వహిస్తోంది. డిప్రెషన్ నేపథ్యం లో ఆమె ఈ నెల 12 న సస్పెన్షన్ గురైందని సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అధికారుల వేధింపుల కారణంగా గంజి శ్రీ మృతి చెందిందని ఆరోపిస్తూ బండ్లగూడ డిపో ముందు ఆర్టీసీ మహిళా కార్మికులు ఆందోళన కు దిగారు.

## భార్యను హతమార్చి భర్త ఆత్మహత్య



రంగారెడ్డి - ప్రభాత సూర్యుడు : రాచకొండ పరిధి నాగోల్ పోలీసు స్టేషన్ పరిధిలోని సాయి నగర్ కాలనీలో తన భార్య(సంతోషి)ని భర్త రాములు దారుణం గా హత్య చేశాడు. తరువాత, అక్కడినుంచి వెళ్లి సరూర్ నగర్ లో ఒక భవనం పై నుండి దూకి ఆత్మ హత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు

### వైయస్సార్ టీపీ నుండి

## ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు

బెల్లంపల్లి - ప్రభాత సూర్యుడు : వైయస్సార్ తెలంగాణ పార్టీ బెల్లంపెల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాశి సతీష్ కుమార్ హైదరాబాద్ లోటస్పాండ్ లోని పార్టీ కార్యాలయంలో? ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్ట రామ్ రెడ్డి, ఉమ్మడి అదిలాబాద్ ఇంచార్జ్ బెజ్జంకి అనిల్ కుమార్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు కవితకు ఎమ్మెల్యే అభ్యర్థి కోసం దరఖాస్తు చేసుకున్నాడు ,సతీష్ కుమార్ ప్రస్తుతం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నాడు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేంద్రప్రసాద్ రాజగోపాల్ వజిత్ గంగాధర్ పద్మ దేవిలు పాల్గొన్నారు.

### వంగూర్ ఏఆర్ఐ గా

## వసీం బాధ్యతలు స్వీకరణ

నాగర్ కర్నూల్ - ప్రభాత సూర్యుడు :

వంగూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నూతనంగా వచ్చిన వసీం ఏఆర్ఐ బాధ్యతలు స్వీకరించారు. ఇతను గతంలో లింగాల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో చాలా ఏండ్లు టైపిస్ట్, జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తించారు. వారు ఎంతో చాకచక్యంగా పనిచేస్తూ అధికారులకు ఎప్పటి కప్పుడు ఏ విషయంలోనైనా కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పని చేసేవారు, ఇతను ఉద్యోగంలో మంచి పేరు తెచు కోవడంతో వారి యొక్క వర్క్ గుర్తించి అర్డీఓ కార్యాలయానికి బదిలీ చేశారు, అక్కడ జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించారు. ఇటీవల ప్రభుత్వము అధికరుల బదిలీలలో మరియు ప్రమోషన్లు ఇవ్వడంతో అందులో భాగంగా వంగూరు తాసిల్దార్ కార్యాలయం కి ఏఆర్ఐ గా పదోనతి లభించింది, వారు బాధ్యతలు స్వీకరించారు. నాకు కేటాయించిన గ్రామాలలో ఎలాంటి భూ సమస్యలు లేకుండా పరిష్కరిస్తనని వారు తెలిపారు.

### చందర్ రావును

## కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన ఉత్తమ్

కోదాడ - ప్రభాత సూర్యుడు : సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో.. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చందర్ రావు ను ఎంపీ, మాజీ టీపీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం నాడు కలిసారు. చందర్ రావును కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు.

# కాంగ్రెస్‌ను నమ్మితే కర్ణాటక తరహాలోనే మోసపోతం

- -రాజకీయ ఎదుగుదలను అడ్డుకోవడమే కాంగ్రెస్సోళ్ల నైజం
- - బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మానీఫెస్టో ఎంతో అద్భుతం
- -రైతుబీమా తరహాలో కేసీఆర్ బీమా ప్రతి కుటుంబానికి ధీమా
- -బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్




మంథని - ప్రభాత సూర్యుడు :

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటైన ఆరుమాసాల్లోనే అక్కడి ప్రజలు ఆగమైపోతున్నారని, కాంగ్రెస్‌ను నమ్మితే కర్ణాటక తరహాలోనే మోసపోక తప్పదని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ పేర్కొన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని రాజగృహాలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫేస్టోతో పాటు తన సొంత మ్యానిఫేస్టో కరపత్రాలను భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్‌తో కలిసి ఆయన విడుదల చేశారు. ఈసందర్బంగా పుట్ట మధు మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో మోసపూరిత హమీలతో అక్కడి ప్రజలను కాంగ్రెస పార్టీ మోసం చేసిందని ఆయన విమర్శించారు. అంతేకాకుండా దేశంలో రాష్ట్రంలో బీసీలను, మున్నూరు కాపులను కాంగ్రెస్‌పార్టీ అణిచివేస్తుందని ఆయన తెలిపారు. 50ఏండ్ల పాటు కాంగ్రెస్‌పార్టీకి సేవ చేసిన పొన్నాల లక్ష్మయ్యను ఎంతగా అవమానించారో ప్రజలు, మున్నూరుకాపులు గమనించాలన్నారు. బీసీలు, మున్నూరు కాపులు రాజకీయంగాఎదిగితే నాటి నుంచి నేటి వరకు వారి ఎదుగుదలను అడ్డుకోవడమే కాంగ్రెస్ నైజంగా మారిపోయిందని, తనలాంటి వాళ్లు రాజకీయంగా ఎదిగితేఎన్ని కుట్రలు, కుతంత్రాలుచేస్తు రాజకీయ సమాధి చేసేందుకు ఎంతలాప్రయత్నాలు చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బీసీలు, మున్నూరు కాపులతో పాటు ఎస్సీ ఎస్టీలను కూడా రాజకీయంగా ఎదుగకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. మొన్నటి వరకు తనపై అంబండాలు, అబద్దపు ప్రచారాలుచేసిన కాంగ్రెస్సోళ్లు ఎన్నికలు రాగానే డబ్బు సంచులతో వచ్చి ఇక్కడ ఖర్చు చేస్తున్నారని, కర్ణాటకలో సంపాదించిన వందల కోట్లతో ఇక్కడ ఓటర్లనుప్రలోభాలకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో, దేశంలో అనేక ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలన్నదే తమ ఆరాటమన్నారు. ఆనాడు అధికారంలో ఉండి ఏం చేయనోళ్లు ఈనాడు ఎన్నికలు వస్తున్నాయని మళ్లీ మాయమాటలు చెప్తున్నారని విమర్శించారు. ప్రజాసంక్షేమం, అభివృద్దిని ఆకాంక్షించే బీఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్ పేద ప్రజల అవసరాలను గుర్తించి ప్రజా ఆమోదయోగ్యమైన ఎన్నికల మ్యానీఫేస్టోకు రూపకల్పన చేసి ప్రవేశపెట్టారని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానీఫేస్టో ఎంతో అద్బుతమని, అందులో పొందుపర్చిన ప్రతిపథకం పేద ప్రజలకు అవసరమైనవమేనని ఆయన వివరించారు. రైతుబీమా తరహాలో కేసీఆర్ బీమా పథకం ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తుందని, తెల్లరేషన్‌కార్డు కల్గిన కుటుంబంలో ఎవరైన మరణిస్తే వారం రోజుల్లోగా రూ.5లక్షల బీమా అందించడం జరుగుతుందని అన్నారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్, వృద్దాప్య, వితంతు పించన్‌లు రూ.5వేలు, దివ్యాంగుల పింఛన్ రూ.6వేలు పెంచడం హర్షణీయమన్నారు. అంతేకాకుండా సౌభాగ్య లక్ష్మి పేరిట ప్రతి మహిళకు రూ.3వేలు, రూ.15లక్షల వరకు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు, అగ్రవర్ణాల్లో పేదలకు గురుకులపాఠశాలల ఏర్పాటులాంటి 16పథకాలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని ఆయన వివరించారు. ముఖ్యంగా దళితులకు అసైన్మెంట్ భూములపై హక్కు పత్రాలు ఇవ్వాలనే ఆలోచన ఎంతో గొప్పదని, తద్వారా దళితులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన అబిప్రాయం వ్యక్తం చేశారు. పదేండ్ల పాటు అధికారంలో ఉండి రూ.200ల పించన్‌ను రూ.201 పెంచలేని కాంగ్రెస్‌పార్టీ ఈనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న పించన్‌కంటే ఎక్కవ ఇస్తామంటేప్రజలు ఎలా నమ్ముతారని ఆయన ప్రశ్నించారు. ఆచరణలో సాధ్యం కాని పథకాలు చెప్పడం కాంగ్రెస్‌కు అలవాటేనని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ మాత్రం ఆచరణలో సాధ్యమయ్యే పథకాలు మాత్రమే ప్రకటించి అమలు చేస్తారన్నారు. ఏనాడైన 24గంటల కరెంటు, రైతుబంధు, కళ్యాణలక్ష్మి, షాధీముబాకర్, దళితబంధులాంటి పథకాల గురించి కలలోనైనా ఆలోచన చేసిండ్లా అని ఆయన ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వపరంగా తన సొంతంగా ఈ ప్రాంత ప్రజల కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తానని, ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హమీ ఇచ్చారు. దేశం గర్వించే రీతిలో అనేక పథకాలు అమలు చేసి ప్రజల హృదయాల్లో సీఎం కేసీఆర్ నిలిచిపోయారని, రాబోయే రోజుల్లో కూడా అనేక పథకాలు అమలు చేసి ప్రజలకు మంచి పాలన అందించేలా రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఆశీర్వాదం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.



### బి ఆర్ ఎస్ తో విసిగిపోయిన ప్రజలు

## కాంగ్రెస్‌కు పట్టం కట్టనున్న ఓటర్లు

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య**

కమాన్ పూర్ - ప్రభాత సూర్యుడు :



ఈ రోజు పాలకుర్తి మండలం కన్నాల గ్రామ పంచాయతీ లోని శాలపల్లిలోని ప్రజలకు మంథని శాసన సభ్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గెలుపే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాల కాంగ్రెస్ గ్యారంటీ కార్డ్ లను డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య పంపిణీ చేసి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య మాట్లాడుతూ.. తుక్కుగూడ సభలో కాంగ్రెస్ అగ్ర నేతలు ప్రకటించిన 6 గ్యారంటీస్ పథకాలను అధికారంలోకి వచ్చిన అనంతరం కాంగ్రెస్ పార్టీ 100 రోజుల్లో పక్కాగా అమలు చేస్తుందన్నారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. అనంతరం గ్రామములో ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల గ్యారంటీ కార్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని,ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని...రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో గ్యారంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తమని డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య గారు అన్నారు. మహాలక్ష్మి ప్రతి మహిళకు ప్రతినెలా రూ.2500లు, 500 రూపాయల కిగ్యాస్ సిలిండర్,రైతుభరోసా కింద ప్రతిఏటా రూ. 15000లు, రూ.12000లు కౌలు రైతులకు వ్యవసాయ కూలీలకు,వరి పంటకు రూ 500 బోనస్‌ఇస్తామన్నారు. -గృహాజ్యోతి ప్రతి ఇంటికి 200యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలం, గృహ నిర్మాణానికి ఐదులక్షల -అందించనున్నామన్నారు. యువవికాసం కింద ప్రతివిద్యార్థికి ఐదులక్షల విద్యాభరోసా కార్డు, ప్రతిమండలంలో తెలంగాణ ఇంటర్నేషల్ స్కూల్ ఏర్పాటు ద్వారా ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను ఉచితంగా అందించనున్నామన్నారు,చేయూత పింఛన్ ప్రతినెలా నాలుగు వేలరూపాలు, రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ ఇన్సూరెన్స్ ద్వారా ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రతను కల్పించనున్నాదాని ,డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య తెలిపారు. ప్రజలందరూ అధిక సంఖ్యలో మహిళలు సంతోషం వ్యక్తం చేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి శ్రీధర్ బాబు ని గెలుపు గెలిపించుకుంటామని వారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాల్వ అంజయ్య యాదవ్ అరుకాల సతీష్,సింగిల్ విండో డైరెక్టర్ గండికోట శంకరమ్మ వెంకటేష్, కాల్వ తిరుపతి, సముద్రాలు శ్రీనివాస్,దాసరి శ్రీనివాస్, పురెళ్ళ చెందు,బూర్లా రాములు, కళవెన శ్రీనివాస్,కుడికల రాయమల్లు, కలవేన కొమురయ్య,మబ్బు లక్ష్మణ్,సండవెన పోచం,కలవేన స్వామి,మౌటం రవి, చిప్ప సతీష్,కేశోరామ్ కార్మికులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో మహిళలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ ఎన్నికల కోడ్

## ఉల్లంఘున పై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు



జగిత్యాల - ప్రభాత సూర్యుడు : బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల కోడ్ ను ఇష్టారీతిన ఉల్లంఘిస్తున్నారని, అనుమతి లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు గోడలపై నినాదాలు రాస్తున్నారని కాంగ్రెస్ నాయకులు జిల్లా రిటర్నింగ్ అధికారికి మంగళవారం లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. జగిత్యాల పట్టణంలో ప్రధాన కూడళ్లలో ఎమ్మెల్సీ కవిత బతుకమ్మ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎటువంటి అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు, ఇంటి యజమానుల అనుమతులు తీసుకోకుండా గోడలపై బీఆర్ఎస్ పార్టీ నినాదాలు రాస్తున్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని పిసిసి ప్రచార కార్యదర్శిలు గిరి నాగభూషణం, బండ శంకర్ రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదులో పేర్కొన్నారు. తక్షణమే స్పందించిన రిటర్నింగ్ అధికారి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కిందిస్థాయి సిబ్బందితో తొలగించి వేశారు. ఎన్నికల ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలని అనుసరించాలని అధికారులు సూచించారు.... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుర్గయ్య,గుండా మధు,మన్సూర్,శేఖర్,జీవన్,గుంటి జగధ్వీర్, మహిపల్, శ్రీనాధ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ లో చేరికలు

చేవెళ్ల - ప్రభాత సూర్యుడు : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం దేవునిఎర్రవల్లి గ్రామంలో 150 మంది కార్యకర్తలు బిజెపి పార్టీ నుండి ఎమ్మెల్యే కాలే యాదయ్య సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య వారికి గులాబీ కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీలో మరిన్ని చేరికలు ఉంటాయని చెప్పారు. రాష్ట్రంలో మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని ఎమ్మెల్యే యాదయ్య అన్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215